# ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళి

ఎఱనయబీయజూవబీయజూఖ అయష్ట్రశ్రీటబీటవజూఱఎ వీతీజూబజూఖనటంబీ (AIPTF)


All India Primary Teachers' Federation
24th Biennial Conference
"Code of Professionals Ethics Workshop"
from 1st to 2nd November 2007
Venue: Hotel Doda's, Jaipur, Rajasthan
श्रद्धेय

# ముందుమాట

బోధన అనేది ఒక వృత్తి. ఏదైనా వృత్తిలో రాణించే వ్యక్తి నిర్ధిష్ట విలువలతో కూడిన ప్రవర్తన కలిగి ఉండాలని ఆశిస్తారు. ప్రతి వృత్తికి సంబంధించి నిర్ధిష్ట ఆశలు, ఆకాంక్షలు ఉంటాయి. ఏదైనా ఒక వృత్తిలో కొనసాగే వ్యక్తి ఏ విధంగా ప్రవర్తించాలని ప్రజలు ఆశిస్తారో, ఆ విధంగా ప్రవర్తించే వారిని అతడు/ ఆమెను మనం వృత్తి నిపుణులుగా అంగీకరిస్తాం.

ప్రతి వృత్తిపరమైన సంస్థ తన సభ్యులు అనుసరించడం కోసం వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళి రూపొందిస్తుంది. వృత్తిని బట్టి ఈ ప్రవర్తనా నియమావళి మారుతుంటుంది. వైద్యనిపుణులు తమ శిక్షణ పూర్తి చేసుకొని సాధన ప్రారంభించే సమయంలో ప్రమాణం చేస్తారు. ఒక వృత్తి నిపుణుడు తన యొక్క క్లయింట్ పట్ల ప్రవర్తించే విధానాన్ని వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళి నియంత్రిస్తుంది.

నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ యొక్క సహకారంతో 1997లో ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల కోసం వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళిని అభివృద్ధి చేసింది. తదుపరి ఈ ప్రవర్తనా నియామవళిలో మార్పులు చేసి 2005లో హరిద్వార్‌లోను, 2007లో జైపూర్‌లో జరిగిన ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో దీనిపై చర్చించారు.

హరిద్వార్‌లో ఏఐపిటిఎఫ్ అధ్యక్షుడు శ్రీ రామ్‌పాల్ సింగ్ నేతృత్వం వహించిన జనరల్ కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించింది. ప్రవర్తనా నియమావళిని జైపూర్‌లో జనరల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళిని అనుసరించడం ద్వారా వృత్తినిపుణులు అతడు/ఆమె యొక్క సేవార్థికి మరింత మెరుగైన సేవలను అందించవచ్చు. దీనితోపాటు, నైతిక ప్రవర్తనా నియమావళిని పాటించడం ద్వారా, ఆ వృత్తికి సమాజంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి.

ఆ వృత్తిలోని సభ్యులు స్వీయ క్రమశిక్షణ ద్వారా మాత్రమే వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళిని అనుసరించగలుగుతారు. వృత్తిపరమైన సంఘాలు తమ యొక్క ప్రయోజనాలతోపాటు, సేవార్థి ఆసక్తులను దృష్టిలో పెట్టుకొని సభ్యులను వృత్తిపరమైననైతిక ప్రవర్తనా నియమావళిని అనుసరించాల్సిందిగా ఒత్తిడి పెడతాయి.

అందుకే, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులందరూ ఈ ప్రవర్తనా నియమావళిని పాటించాలని నేను, అభ్యర్థిస్తున్నాను. ఇది "అందరికీ నాణ్యమైన విద్య" అన్న దీర్ఘకాలిక లక్ష్యాన్ని సాకారం చేయడానికి బాటలు వేస్తుంది.

ఈ వృత్తిపరమైన ప్రవర్తనా నియమావళిని ప్రతి ఉపాధ్యాయుని దగ్గరకు తీసుకెళ్లే విధంగా, విద్యా విషయక సహకారంతోపాటు ఆర్థిక సాయం అందించిన ప్రపంచబ్యాంక్‌కు చెందిన ప్రఖ్యాత విద్యారంగ నిపుణుడు శ్యామ్ కార్లసన్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.

ప్రవర్తనా నియమావళికి తుదిరూపు ఇవ్వడంలో అన్ని విధాలా సహకరించిన డాక్టర్. అజిత్ సింగ్, డైరెక్టర్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వారికి సైతం నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**ఎస్. ఈశ్వరన్**

**ప్రధాన కార్యదర్శి, AIPTF**

మనదేశంలో, మరీ ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో విద్య ప్రమాణాల నాణ్యత తక్కువే. పాఠశాల విద్య యొక్క నాణ్యతను పెంపొందించడంపై మన సమాజం తీవ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. విద్య ప్రమాణాల నాణ్యత తక్కువగా ఉండటానికి అనేక కారణాలున్నప్పటికీ, పాఠశాలల్లో ప్రమాణాలు తక్కువగా ఉండటానికి ఉపాధ్యాయుడే బాధ్యుడని అధికశాతం ప్రజలు భావిస్తున్నారు. గతంలో ఉపాధ్యాయుడు సమాజంలో అత్యధిక గౌరవమర్యాదలు పొందేవాడు. అయితే పైన పేర్కొన్న కారణాల ఫలితంగా.. గత కొద్ది దశాబ్దాలుగా సమాజంలో ఉపాధ్యాయుడికి దక్కాల్సిన గౌరవమర్యాదలు క్రమేపీ తగ్గిపోయాయి.

ఈ విధంగా ఉపాధ్యాయునిగా గౌరవమర్యాదలు తగ్గడం అనేది, అందరినీ ఆందోళనకు గురిచేసే అంశమే. ఉపాధ్యాయుల్లో మరిముఖ్యంగా ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో పనిచేసే వారి యొక్క గౌరవమర్యాదల్ని ఇనుమడింప చేసేందుకు ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ నడుం బిగించింది.

సమాజంలోని ప్రజల యొక్క పిల్లల చదువులకు సంబంధించి తాము అందిస్తున్న నాణ్యమైన సేవల గురించి, వారిలో నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయునిపై ఉందన్న భావన అవగతమైంది. ఉపాధ్యాయ వృత్తిలోప్రవేశించే ప్రతి ఒక్కరూ, అత్యున్నత నైతిక విలువలు వారిలో అతనిలో/ఆమెలో ఉన్నాయా లేవా, అన్న విషయాన్ని విధిగాపరీక్షించుకోవాలి. ఎందుకంటేవారు అతడు/ఆమె, అతని/ఆమె పనిచేసే ప్రాంతంలో అత్యున్నత విలువలతో కూడిన ప్రతిభ కనపరచేందుకు అది అనివార్యమైన అంశం.

ప్రతి వృత్తికి నిర్దిష్టమైన విలువలు, నైతికత ఉంటాయి. ఉపాధ్యాయ వృత్తికి కూడా కొన్ని సొంత నైతిక విలువల ఎన్నాయి. వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళిని అనుసరించడం ద్వారా ఉపాధ్యాయుల యొక్క స్థాయి, ఆత్మగౌరవంతోపాటు సమాజంలో ఈ వృత్తిపట్ల గౌరవం పెరుగుతుంది.

అత్యున్నత స్థాయి నైతిక ప్రవర్తనను స్వయంగా కలిగి ఉండటంతోపాటు, విద్యార్థులు, తల్లిదండ్రులు/ సంరక్షకులు,సహోద్యోగులు, యాజమాన్యం, పాలనా యంత్రాంగం, వృత్తిపరమైన సంస్థలు సైతం ఈ ప్రవర్తనను అందిపుచ్చుకునేట్లు చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.

## పీఠిక

- ప్రతి పిల్లవాడు నాణ్యమైన విద్యను పొందే ప్రాథమిక హక్కును కలిగి ఉన్నాడన్న విషయాన్ని గుర్తించడం;
- విద్య అనేది వ్యక్తి యొక్క సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలన్న భావనను గుర్తించడం;
- మన విధానాన్ని ముందుకు నడిపించే ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, లౌకికవాదం వంటి మూలసూత్రాల పట్ల నమ్మకాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించడం;
- మన ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని, జాతి చేతనత్వం, అంతర్జాతీయ అవగాహన, ప్రపంచశాంతిని విద్య ద్వారా ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించడం;
- ప్రజల ఆకాంక్షలు, అవసరాలను పంచుకునే ఉపాధ్యాయులు సమాజంలో ఆవశ్యకమైన, అనివార్యమైన వర్గమని గుర్తించడం;

- విస్తృతమైన పరిజ్ఞానం, ప్రత్యేక నైపుణ్యాలు మరియు అంకితభావం వంటి లక్షణాలు ముందస్తుగా అవసరమైన వృత్తిగా, బోధనను సంఘటిత పరచాల్సిన అవసరాన్ని గుర్తించడం;
- ఉపాధ్యాయ వర్గానికి సమాజం ఇచ్చే మర్యాద, మద్దతు... ఉపాధ్యాయుడు అందించే నాణ్యమైన విద్య మరియు ఉపాధ్యాయ వృత్తి పట్ల వారికి ఉండే సరైన దృక్పథంపై ఆధారపడి ఉంటాయన్న విషయాన్ని అర్థం చేసుకోవడం మరియు;
- ఉపాధ్యాయ వర్గానికి చెందిన సభ్యుల మధ్య స్వీయ దిశానిర్దేశంతోపాటు, స్వీయ క్రమశిక్షణ అవసరమన్న విషయాన్ని అర్థం చేసుకోవడం

## వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళిలోని ముఖ్యాంశాలు

### ఎ. విద్యార్థితో ఉపాధ్యాయుని సంబంధాలు

*ఉపాధ్యాయుడు విధిగా...*

1. బాలల హక్కులకు సంబంధించి 1989 నాటి ఐక్యరాజ్యసమితి ఒడంబడికలో గుర్తించిన అంశాల ద్వారా, బాలలకు మేలు చేకూర్చే, మరిముఖ్యంగా విద్యకు సంబంధించిన హక్కులను గౌరవించాలి;
2. అతని/ఆమె విద్యార్థుల్లో మేథోపరమైన, సామాజిక, నైతిక విలువలు అభివృద్ధి చెందే విధంగా నిరంతరం శ్రమించే తత్త్వం;
3. అందరి విద్యార్థుల పట్ల ప్రేమాభిమానులను కలిగి ఉండటం, కులం, వర్గం, స్థాయి, మతం, భాష, జన్మించిన స్థలానికి అతీతంగా, నిష్పక్షపాతంగా ఉండటం;
4. ఒక విద్యార్థికి సంబంధించిన ఎంతో నమ్మకమైన సమాచారాన్ని అతని యొక్క తల్లిదండ్రులకు, లేదా ఆ సమాచారాన్ని పొందడానికి చట్టబద్ధత కలిగి ఉన్న వారికి మినహా వెల్లడించకపోవడం
5. ఉపాధ్యాయుడు మరియు అతని/ఆమె విద్యార్థుల మధ్య ఉన్న స్వాధికార సంబంధాన్ని, స్వార్థానికి వినియోగించుకోకుండా ఉండటం;
6. తన యొక్క యొక్క విద్యార్థుల మత, నైతిక నమ్మకాలను గౌరవించడం;
7. తన యొక్క విద్యార్థులు లైంగిక వేధింపులకు గురికాకుండా, అదేవిధంగా హెచ్ఐవి/ఎయిడ్స్ నుంచి సాధ్యమైనన్ని మార్గాల్లో వారికి రక్షణ కల్పించడం మరియు;
8. దుస్తుల్ని ధరించడం, ప్రవర్తనలో విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం

### బి. తల్లిదండ్రులు/ సంరక్షకునితో ఉపాధ్యాయుని సంబంధాలు

*ఉపాధ్యాయుడు విధిగా...*

1. తమ పిల్లల పురోగతికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు తల్లిదండ్రులకు ఉందన్న విషయాన్ని గుర్తించడం;

2. తల్లిదండ్రులతో సాదర సంబంధాలను ఏర్పరుచుకోవడం, పిల్లలు నేర్చుకోవడం, పాఠశాల నిర్వహణను మెరుగుపరచడంలో వారి సహాయ, సహకారాలను అర్థించడం మరియు;

3. తమ తల్లిదండ్రులు, సంరక్షకులపై ఉండే నమ్మకం సడిలే విధంగా ఉండే ఎలాంటి చర్యనైనా అడ్డుకోవడం

## సి. సమాజం మరియు జాతితో ఉపాధ్యాయుని సంబంధాలు

*ఉపాధ్యాయుడు విధిగా...*

1. సామాజిక సమస్యలను అర్థం చేసుకోవడం, ఆ సమస్యల వల్ల తలెత్తిన సవాళ్లను అధిగమించేందుకు సహాయపడే కార్యకలాపాల్లో పాల్గొనడం

2. విభిన్న వర్గాలు, మతాలు, భాషా జాతుల మధ్య ద్వేషం, శత్రుత్వాన్ని వ్యాప్తి చేయడానికి అవకాశం ఉన్న కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఉండటం

3. స్కూలు పట్ల, సమాజం పట్ల, రాష్ట్రం పట్ల, దేశం పట్ల విశ్వాసంగా ఉండటం

4. అతని/ఆమె యొక్క విద్యార్థుల్లో ఆవశ్యకమైన మానవవిలువల్ని అలవరచడం,

5. జాతీయ సమగ్రతను ప్రోత్సహించడం,

6. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను నిర్వర్తించే విధంగా అతని/ఆమె యొక్క విద్యార్థులను ప్రేరేపించడం;

## డి. వృత్తి మరియు సహోద్యోగులతో ఉపాధ్యాయుని సంబంధాలు

*ఉపాధ్యాయుడు విధిగా...*

1. అందరి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా ప్రజల యొక్క నమ్మకాన్ని, విశ్వాసాన్ని గెలుచుకోవాలి;

2. అతడు/ఆమె తన యొక్క సబ్జెక్టు పరిజ్ఞానాన్ని నిరంతరం అప్‌డేట్ చేసుకోవడం, బోధనా సామర్థ్యానికి నిరంతర ప్రాతిపదికన మరింత మెరుగులు దిద్దుకోవడం;

3. వృత్తిపరమైన దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవడం;

4. పూర్తిస్థాయిలో సంసిద్ధులైన తరువాతే సిలబస్ బోధించడానికి ఉపక్రమించడం;

5. విద్యార్థులు, ఇతర టీచర్లు, అధికారులు, పిల్లల తల్లిదండ్రుల ఎదుట సహోద్యోగుల గురించి నిందాపూర్వకమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండటం;

6. కరిక్యులం, కరిక్యులంతో సంబంధం లేని అంశాలకు సంబంధించి పాఠశాలలోను, పాఠశాల వెలుపల పాఠశాల ప్రధానోపాధ్యాయునికి, ఇతర సహోద్యోగులకు సహకారాన్ని అందించడం;

7. వృత్తిపరంగా సహోద్యోగుల వైఖరి, అభిప్రాయాల్ని గౌరవించడం ద్వారా సాటి ఉద్యోగుల మధ్య సాదర సంబంధాలను పెంపొందించడం;

8. సహోద్యోగుల యొక్క మంచిని కోరుతూ, వారి ఆసక్తులను పెంపొందించే విధంగా పరిరక్షించడం;

9. ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవప్రదమైన భావన కలిగి ఉండటం;

10. వృత్తిలోని ఇతర సభ్యులు తమను ఏవిధంగా గౌరవించాలని అతడు/ఆమె స్వయంగా భావిస్తారో, అదేవిధంగా ఇతర సభ్యులతో గౌరవమర్యాదలతో మెలగడం మరియు;

11. సహోద్యోగులపై ఏ మాత్రం ఆధారాలు లేని ఆరోపణలు మోపకుండా ఉండటం

## ఈ. యాజమాన్యంతో ఉపాధ్యాయుని సంబంధాలు

*ఉపాధ్యాయుడు విధిగా...*

1. తనకు చట్టపరంగా మరియు పాలనపరంగా ఉండే హక్కులతోపాటు యాజమాన్యం పట్ల కలిగి ఉండాల్సినబాధ్యతల గురించి పరిజ్ఞానాన్ని కలిగి ఉండటం;

2. యాజమాన్య ప్రతినిధి జారీ చేసే ఆదేశాలను అమలు చేయడం, అదేవిధంగా ఈ ఆదేశాలను నిర్దిష్ట విధానంలో, నిర్దిష్ట పంథా ద్వారా ప్రశ్నించడం మరియు ;

3. అతడు/ఆమె యొక్క వృత్తిపరమైన కార్యకలాపాలు మరియు ఉత్పాదకత ద్వారా పరస్పర గౌరవాన్ని, నమ్మకాన్ని అభివృద్ధి చేయడం.

## ఎఫ్. ఉపాధ్యాయ సంఘాలతో ఉపాధ్యాయుని సంబంధాలు

*ఉపాధ్యాయుడు విధిగా...*

1. రాష్ట్ర/జాతీయ/అంతర్జాతీయ ఉపాధ్యాయ సంఘాల్లో సభ్యునిగా చేరడం. అతడు/ఆమె దీన్ని అతని/ఆమె యొక్క వృత్తిపరమైన బాధ్యతగా పరిగణించడం;

2. అతని/ఆమె యొక్క వృత్తిపరమైన ఎదుగుదలకు, ఉపాధ్యాయ సంఘ బలాన్ని విస్తృతపరచడం, సంఘం సభ్యుల మధ్య ఐక్యత మరియు సంఘీభావాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించే కార్యకలాపాల్లో పాల్గొనడం,

3. ఉపాధ్యాయ సంఘ కార్యకలాపాల పట్ల అతడు/ఆమె చేసే విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండేటట్లుగా చూసుకోవడం మరియు;

4. పురోగతి కోసం ఉపాధ్యాయ సంఘం లోపల మార్పులు,చేర్పులను ప్రోత్సహించడం

జైపూర్‌లో జరిగిన ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్
ఫెడరేషన్ 24వ ద్వివార్షిక సదస్సులో
ఉపాధ్యాయులకు సంబంధించిన వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళిని
నవంబర్ 3-4,2007న సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.




చేతల్లో సంఘీభావం

**ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ (AIPTF)**
శిక్షాభవన్, 41-ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా
డి-బ్లాక్, జనకపురి, న్యూఢిల్లీ-110058
టెలిఫోన్: (91-11) 28520671, 28522039, ఫ్యాక్స్: 28525271
ఈ మెయిల్: aiptfindia@yahoo.com